17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 17 జనవరి 2024
పేజీలు : 8

## చేవెళ్లలో ఘన విజయం సాధించాలి : డిసిసి చీఫ్ చల్లా నరసింహారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (జనవరి 16) : మంగ ళవారం నాడు గాంధీభవన్ లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి మైనారిటీ సెల్ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి దీపదాస్ మున్షి దాస్ మున్షి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, రోహిత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కోట్‌పల్లి ప్రాజెక్టులో బోటింగ్ చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### జిల్లా పర్యాటక అభివృద్ధికి 100 కోట్ల నిధులు



బోటింగ్ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

దారూర్, మేజర్ న్యూస్ (జనవరి 16)ః వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్టులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి,మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సదానంద రెడ్డి లతో కలిసి బోటింగ్ చేశారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని చైతన్య నగర్ లో గిరిజనుల తో జన్ మన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తిరుగు ప్రయాణంలో ఆయన కోట్ పల్లి ప్రాజెక్టుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా కోట్ పల్లి ప్రాజెక్టు లో బోటింగ్ నిర్వహించారు. ఈ ప్రాంతం పర్యాటక అభివృద్ధికి ఎంతో అనువుగా ఉందని హైదరాబాద్ నగరానికి అతి చెరువులో ఉన్న అనంతగిరిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం కోసం 100 కోట్లతో అభివృద్ధి చేయడంతో పాటు కోట్ పల్లి సైతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రమేష్ కుమార్, మేనేజర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను బలోపేతం చేయడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

### పి.ఎం జన్‌మన్ వర్చువల్ కార్యక్రమంలో ప్రధాని మోడీ





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 16): ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహ ప్రాంగణంలో భారత ప్రధాని నరేంద్రమోడీతో వర్చువల్ విధానంలో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక, గురుకుల పాఠశాలల సెక్రెటరి డాక్టర్ నవీన్ నికోలాస్, ఆరోగ్యశాఖ డిప్యూటికమీషనర్ డాక్టర్ సుశీల్ కుమార్, విమల్‌లతో పాటు పలువురు జిల్లా అధికారులు, కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మిగతా 2లో

## ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలకభూమిక పోషించిన సూదిని

### - మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డిలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందిన కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి జీవితం భావితరాలకు ఆదర్శమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. 2014కు ముందు ప్రత్యేక రాష్ట్ర సాధనకు జరుగుతున్న ఆందోళనలు, ఉధ్యమాలు, విద్యార్థులు, యువత ఆత్మబలిదానాలను అప్పటి యూపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీకి వివరించి తెలంగాణ ఏర్పాటులో సూధిని జైపాల్‌రెడ్డి కీలకభూమిక పోశించారని వారు గుర్తుచేశారు. హైద్రాబాద్ నెక్లెస్‌రోడ్డులో మంగళవారం కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 82వ జయంతి కార్యక్రమాన్ని సూధిని కుటుంబీకులు, అభిమానులు ఘనంగా నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డిలు వివరించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలకు చెందిన సూధిని సన్నిహితులు, అభిమానులు, కాంగ్రెస్‌తో పాటు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పలు హోదాల్లో పదవులు అధిరోహించి జాతీయస్థాయిలో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారాన్ని అందుకున్న సూధిని జైపాల్‌రెడ్డి మాడ్గుల మండలవాసి కావడం తమకందరికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. సూధిని భౌతికంగా దూరమైనా ఆయన అందించిన సేవలు చిరకాలం ప్రజలందరి మనసుల్లో పదిలంగా గుర్తిండిపోతాయని భట్టు కిషన్‌రెడ్డి, గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు కొనియాడారు.

# గుర్తు తెలియని మహిళ దారుణ హత్య

- పెట్రోల్ పోసి నిప్పటించిన గుర్తు తెలియని వ్యక్తులు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి
-నిందితులను గుర్తించేందుకు 3 బృందాలు ఏర్పాటు
-పోలీస్‌లకు సవాల్‌గా మారిన మహిళ హత్య కేసు



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 16)ః మహిళను దారుణంగా పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన సంఘటన వికారాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... వికారాబాద్ మండలం పులమద్ది గేట్ సమీపంలో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని మహిళ (30) మృతి చెందినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. గుర్తు తెలియని దుండగులు మహిళను గుర్తుపట్టని విధంగా పెట్రోల్ పోసి నిప్పంటించారు. మిగతా 2లో

# గిరిజనులను బలోపేతం చేయడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ప్రధానమంత్రి ముఖాముఖి కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతాలలో పలువురు ఆదివాసీలతో ముఖాముఖి అవుతున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జార్ఖండ్, చత్తీస్ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆదివాసీలతో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. పీఎం జన్మన్ కార్యక్రమం ద్వారా ఆదివాసీలకు అందిస్తున్న పథకాలను ప్రధాని వివరించారు. మన గిరిజన సంఘాలు అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా పక్కా గృహాల ఏర్పాటు, కనెక్టింగ్ రోడ్లు ,సురక్షితమైన మంచినీటి సరఫరా అందించడం, కమ్యూనిటీ నీటి సరఫరాను నిర్ధారించడం,ఔషధ ఖర్చుతో మొబైల్ వైద్య యూనిట్లను అందించడం, హాస్టళ్ల నిర్మాణం, వృత్తి విద్య నైపుణ్యాన్ని అందించడం, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, మల్టీపర్పస్ సెంటర్ల నిర్మాణం లాంటి కార్యక్రమాలను చేపట్టి గిరిజనులను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 2024లో జరుపుకునే దీపావళి పండుగ నూతనంగా నిర్మించబోయే గృహాలలో జరుపుకోవాలని తెలిపారు. 22వ తేదీన అయోధ్యలో జరుపుకోనున్న రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట ప్రతిష్టాత్మకమైన పండగ అని ప్రతి ఒక్కరూ దైవభక్తితో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి సందేశానంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డులను జడ్పిటిసి దశరథ్ నాయక్, సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, కర్కల్పహాడ్ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అందజేసి ఆదివాసీలకు మెరుగైన వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన సంచార వైద్యాలయాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, ఎంపిటిసి గోపాల్, సర్పంచ్ శంకర్, సుగుణ, రవికుమార్, గిరిజన అభివృద్ధి ప్రత్యేక అధికారిని పద్మ, రంగారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిని రామేశ్వరీ దేవి, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్‌రావు, ఆర్డిఓ సూరజ్ కుమార్, జడ్పి సీఈవో దిలీప్‌కుమార్, డిఆర్డిఏ పిడి ప్రభాకర్, ఏడీఏ సుజాత, కడ్తాల్ ,అమనగల్ మండలాల తహసిల్దార్లు ముంతాజ్ బేగం, లలిత, ఎంపిడిఓలు రామకృష్ణ, ఫారూఖ్ హుస్సేన్, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీకాంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ ఏఇ దార్ల పరమేశ్వర్, వ్యవసాయ అధికారులు శ్రీలత, అరుణ, విద్యుత్‌శాఖ ఏఈ నరేందర్, ఎంపిఓ మధుసూదనాచారి, సిడిపిఓ సక్కుబాయి, మిషన్ భగీరథ ఏఈ శ్రావ్య, బ్యాంకు అధికారులు, విద్యాశాఖ మండల నోడల్ అధికారి జంగయ్య, ఏపీడి జంగారెడ్డి, ఏపీఓ రాజేశ్వరి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మచ్చలేని రాజకీయాలకు కేంద్రబిందువు దివంగత సూదిని జైపాల్‌రెడ్డి

**-మాడ్గులలో ఘనంగా కేంద్ర మాజీ మంత్రి దివంగత సూదిని జైపాల్‌రెడ్డి 82వ జయంతి**

**-కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు, సూదిని అభిమానులు, రేవంత్‌మిత్ర మండలి, కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ శాఖల అధికారులు -తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సూధిని కృషిని కొనియాడిన ప్రజాప్రతినిధులు, నాయకులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): మచ్చలేని రాజకీయాలకు కేంద్రబింధువు దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి అని మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆనాటి యూపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీకి రాష్ట్ర సాధనకు జరుగుతున్న ఉధ్యమ తీవ్రత, అమరులైన విద్యార్థులు, యువత గురించి వివరించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సూధిని జైపాల్‌రెడ్డి కీలకభూమిక పోశించారని వారు కొనియాడారు. మాడ్గుల మండల కేంద్రంలో మంగళవారం రేవంత్‌మిత్రమండలితో పాటు సూధిని శరత్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 82వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, సూధిని అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈసందర్భంగా ఎస్.జె.ఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్రమంత్రిగా జాతీయస్థాయిలతో ఎనలేని సేవలందించి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పురస్కారం దక్కించుకున్న సూధిని జైపాల్‌రెడ్డి మాడ్గుల మండల కేంద్రానికి చెందినవారు కావడం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికి గర్వకారణమన్నారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదని, వర్తమాన రాజకీయనేతలంతా సూధిని అడుగుజాడల్లో నడిచి ప్రత్యేక గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, హుస్సేన్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షులు జడల అంజయ్య, గౌడ సంక్షేమసంఘం మండల ప్రధాన కార్యదర్శి గౌని అరవింద్‌గౌడ్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, రేవంత్‌మిత్రమండలి నాయకులు, సూధిని అభిమానులు కళ్ళు ముత్యం రెడ్డి, అన్నెపాక యాదయ్య విజయ్, నర్సింహ్మా, పులికంటి మైసయ్య, మొగుతాల కృష్ణయ్యగౌడ్, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సూధిని జయంతి వేడుకలను పురస్కరించుకొని మాడ్గుల తహసీల్ధార్ నిరంజన్‌రావు, ఎంపిడిఓ రాఘువులు, తహసీల్ధార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నకిరెకంటి యాదయ్య, పలువురు పంచాయతి కార్యదర్శులు మాడ్గుల మండల కేంద్రంలోని దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా సుద్ధపల్లి సర్పంచ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎస్‌జెఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# గుర్తు తెలియని మహిళ దారుణ హత్య

**మొదటిపేజీ తరువాయి...** ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, బ్లూ టీమ్ తో, జాగిలాలతో దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు గుర్తు తెలియని మహిళ హైదరాబాద్ కు చెంది ఉండొచ్చని హత్యకు ముందు ఆమెను అత్యాచారం చేసి ఉండవచ్చు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో వేగం పెంచిన జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి

మహిళ మృతదేహం లభించిన సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మంగళవారం పరిశీలించారు. సంఘటన స్థలం లో దొరికిన ఆధారాలతో, టెక్నీకల్, సీసీటీవీ, ఇతర సమాచారలతో చనిపోయిన మహిళ ఆచూకీ కోసం వికారాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిసిఎస్, టెక్నీకల్ టీం అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికైనా ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ మార్చ్యూరీ రూమ్ లో గుర్తు తెలియని మహిళా మృతదేహన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి, వికారాబాద్ సబ్ డివిజన్ డిఎస్పి నర్సింహులు, వికారాబాద్ సిఐ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 16 )ఆమనగల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భోగి, మకర, కనుమ సంక్రాంతి వేడుకలు ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని వాకిట్లో వివిధ రంగులతో రంగురంగుల ముగ్గులను వేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఇంటి ముందల బొబ్బెమ్మలను పేర్చి సంక్రాంతి పండుగ ఉత్సవాలు ఘనంగా జరువుకున్నారు. వివిధ గ్రామాల్లో. క్రీడా.పాటల .పోటీలు .రంగవల్లి కార్యక్రమాలను నిర్వహించారు అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివిధ.ఆలయాల్లో ప్రజలతో కిటకిటలాడాయి. ప్రతి ఇంట్లో తినుబండారాలు చేసుకొని పిల్లాపాపలతో సంక్రాంతి పండుగను ఉత్సాహంగా జరువుకున్నారు.

## అందుగులలో గ్రామదేవతలకు ఎడ్లబండ్లతో ఘనంగా ఊరేగింపు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో మకర సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం గ్రామదేవతలకు ఎడ్లబండ్లతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్థులతో కలిసి సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు ఊరేగింపును లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలోని ఆలయాల చుట్టూ ప్రజలు ఎడ్లబండ్లతో ఊరేగింపు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్న అనంతరం సర్పంచ్ జయలక్ష్మిరాజు మాట్లాడుతూ గ్రామప్రజలందరి అభీష్టం మేరకు ప్రతియేటా సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామదేవతలకు ఎడ్లబండ్లతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని సహకరించిన ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# లేమామిడి ప్రీమియర్ లీగ్ 7 విజేతలకు బహుమతులు

- క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలను ఛేదించాలి.
- కేశంపేట ఎస్సై బి ఎస్ ఎస్ వర్రపసాద్
- గ్రామంలో సంక్రాంతి, క్రికెట్ సంబరాలు, సర్పంచ్ శ్రీశైలం గౌడ్.




కేశంపేట్ మేజర్ న్యూస్ (జనవరి 16) : యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి జీవితంలో లక్ష్యాలను చేదించాలని గ్రామ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ అన్నారు. గత ఐదు రోజుల నుండి గ్రామంలో సంక్రాంతి సంబరాలు, క్రికెట్ ఆటలతో యువకులు క్రికెట్ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ ముందుండి యువకులను క్రీడాకారులను ప్రోత్సహించి నిర్వహించిన క్రీడా సంబరాలకు కేశంపేట పోలీస్ ఎస్ఐ బి ఎస్ ఎస్ వర్రపసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంగళ వారం మండల పరిధిలో లేమామిడి గ్రామం లో నిర్వహించిన సీజన్ 7 క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగి లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. క్రీడలతో గ్రామాలలో స్నేహాభావనని పెంపొందించి, శారీరక మానసిక ఆరోగ్యానికి దోహద పడతాయని అన్నారు. యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో లక్ష్యాలను చేదించాలన్నారు. గత ఐదు రోజుల నుండి 7 జట్లు పోటీ పడగా మొదటి బహుమతి పవన్ అండ్



టీం దక్కించుకున్నారు . రెండవ బహుమతి బాలు అండ్ టీం దక్కించుకున్నారు. బహుమతులు ఎస్సై, సర్పంచ్, చేతుల మీదుగా అందజేశారు . స్పాన్సర్స్ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ,గోగు వెంకట్ నారాయణరెడ్డి ,టీ జాంగిర్, అమర్నాథ్ రెడ్డి ,మన్మత్ రెడ్డి, బాలరాజు గౌడ్, రాఘవేందర్ రెడ్డి, అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఏ ప్రకాష్ గౌడ్, సంపంగి ఆంజనేయులు, క్రీడాకారులు బాసిత్, భరత్, ప్రమోద్ , సంపంగి రాకేష్, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇరుముడులతో శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు



షామిర్ పేట్,మేజర్ న్యూస్(జనవరి,16):ఇరుముడులతో అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలు దేరి వెళ్లారు. మంగళవారంతూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో అయ్యప్ప స్వాములు 41 రోజులు దీక్ష చేపట్టి దేవరయాంజాల్ లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో బాలింగ్ నాగేష్ గౌడ్ గురుస్వామిఆధ్వర్యంలో కొత్తపేట నవీన్ రెడ్డి,పన్నాల వీరారెడ్డి,కట్ట పృథ్వి కాంత్ రెడ్డి,బొల్లబోయిన రాజు,నిరుడి శ్రీకాంత్,పిన్నింటి జైపాల్ రెడ్డి,సాయి గౌడ్,కొండ మని గౌడ్,శ్రీకంట స్వాములకు (సత్యం గురుస్వామి ఇరుముడులు కట్టగా)బస్సులో శబరిమలై యాత్రకి బయలుదేరి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ భీమిడి కొండల్ రెడ్డి,రామాలయం మాజీ ధర్మకర్త దండోత్కర్ రాజ్ మోహన్,స్థానికులు తలగామ దర్శన్,కొండ నగేష్, ఘనపూర్ రాజు,దుసరి రమేష్ గౌడ్ కట్ట శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి16):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ జల్ పల్లి గ్రామం వాదియే ముస్తఫా లో నివాసముంటున్న సయ్యద్ అమీర్ అతని తమ్ముడు సయ్యద్ ఇమ్రాన్ వయసు 30 సంవత్సరాలు, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. 13వ తారీకు సుమారు 12 గంటల సమయంలో సయ్యద్ ఇమ్రాన్ పనికి వెళ్తున్నానని చెప్పి తన ఆటోలో వెళ్ళాడు. అతను ఆరోజు ఇంటికి రాలేదు. అతని అన్న సయ్యద్ అమీర్ ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సయ్యద్ ఆమిర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 17):ఉరి వేసుకొని యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నర్సింహా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని వినాయక నగర్ కాలనీలో ఉన్న ఓ హాస్టల్లో నివాసం ఉంటూ గత ఆదివారం రాత్ర చున్నితో ఫ్యాన్ కు ఉరివేసుకుని గాయత్రి అనే యువతీ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృా ఎతురాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల శ్రీకాకుళం జిల్లాకు చెందిన గాయత్రి (19) అనే యువతి కృాఎష్ణా జిల్లాలో గల దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకుంటున్న సమయంలో తన తోటి విద్యార్థి వికాస్ తో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో మృాఎతురాలిని పెళ్లి చేసుకుంటానని వికాస్ తెలిపాడు. దీంతో మృాఎతురాలు మేడ్చల్ చెక్ పోస్ట్ ప్రాంతంలో గల రిసొల్యూట్ ఎలక్ట్రికల్స్ కంపెనీలో ఇంటర్న్షిప్ చేయడానికి వచ్చి ఇక్కడే ఓ హాస్టల్ లో ఉంటుంది. ఇదిలా ఉంటే ఈ మధ్యకాలంలో మరో యువకుడితో మృాఎతురాలు గాయత్రి మాట్లాడుతుందన్న అనుమానంతో గాయత్రిని వికాస్ దూరం పెట్టాడు. దీంతో మానసికంగా కృాఎంగిపోయిన గాయత్రి ఆదివారం హాస్టల్లోని తన గదిలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న ఇన్వెస్టిగేషన్ అధికారిణి (ఎస్ఐ) లావణ్య గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహకారంతో వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నర్సింహా రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం

- స్వామివారిని దర్శించుకున్న నాయకులు





మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 17) :మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఘనపూర్ గ్రామంలోని క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాల చివరి రోజైన మంగళవారం జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం సంక్రాంతి మరుసటి రోజు కనుమ నాడు ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మేడ్చల్, శామీర్ పేట, మూడుచింతలపల్లి, ఘట్కేసర్, కీసర మండలాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఈవో వెంకన్న తెలిపారు. సుమారు 70 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లుగా సమాచారం. మేడ్చల్ మాజీ సర్పంచ్ రామన్నగారి రాజేశ్వర్ గౌడ్ తనయుడు మేడ్చల్ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతర సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మధ్యప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఇంచార్జి మురళీధర్ రావు, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, మహేష్, విఠల్ రెడ్డి, బిక్షపతి, నారాయణ, భాస్కర్, వెంకటేష్, హరికంత్, శ్రీకాంత్, కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి - గూడూరు గ్రామంలో ఘటన



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 16)ః వ్యక్తి అనుమానస్పదంగా మృతి సంఘటన దోమ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో చోటు చేసుకుంది. కులకచ్చర్ల మండల్, పుట్టపాడు గ్రామానికి చెందిన వడ్డే రామాంజనేయులు(38) గూడూరు గ్రామానికి చెందిన వడ్డే తిరుమలమ్మ, రాములు కూతురును గత 15 సంవత్సరాల క్రితం ప్రేమ పెళ్లి చేసుకుని అత్తగారి ఇంటి దగ్గరనే నివాసం ఉంటున్నాడు. గత మూడు సంవత్సరాల నుండి కుటుంబంలో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. అదే క్రమంలో ఈనెల 15న మేకల విషయంలో నా భార్య అలవేలు, అత్త మామలు, తిరుమలమ్మ, రాములు, బామ్మర్ది నర్సింలు నన్ను కొట్టినారని మృతుడు రామాంజనేయులు తండ్రి కిష్టప్పకు ఫోన్లో చెప్పడం జరిగిందన్నారు. నా కుమారుడు భార్య కుటుంబ సభ్యుల దెబ్బలకు తడలేకనే గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం ఓ చెట్టుకు ఊరి వేసుకొని ఉంటడని అనుమానం వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే మృతి చెంది శవం కనిపించడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతి చెందాడనికి నలుగురు కోడలు కుటుంబ సభ్యులే కారణమని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి కిష్టప్ప మంగళవారం దోమ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అనుమానస్పదంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి గౌడ్ తెలిపారు.



# నేటి తరానికి ఆదర్శం.. దివంగత సూదిని జైపాల్‌రెడ్డి జీవితం

-కడ్తాల్‌లో ఘనంగా కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి కార్యక్రమం -కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జైపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు, డిసిసి అధికార ప్రతినిధి -తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్‌రెడ్డి కృషిని కొనియాడిన శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 16): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పురస్కారం పొందిన దివంగత కేంద్రమంత్రి సూధిని జైపాల్‌రెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శమని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. పలుహోదాల్లో పదవులు అధిరోహించిన జైపాల్‌రెడ్డి మచ్చలేని నేతగా కల్వకుర్తి నియోజకవర్గానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చారని వారు కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 82వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం కడ్తాల్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జాతీయ రహదారి పక్కన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు కేంద్ర మంత్రిగా, ఐదుసార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన సూధిని జైపాల్‌రెడ్డి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలకభూమిక పోషించారన్నారు. నాడు జైపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సాకారం అయిందన్నారు. అంతేగాకుండ ఆయన ఆలోచనలు, సూచనలతోనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ మంజూరయిందని శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో దివంగత జైపాల్‌రెడ్డి ఆలోచనలు, సూచనలను అనుసరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొనడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్ బాబా, సర్పంచ్ శంకర్, కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ చందర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు బీచ్యానాయక్, వెంకటేష్, లక్ష్మయ్య, మల్లేష్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్, బాలరాజ్, బుచ్చయ్య, బిక్షపతి, జంగయ్య, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కృష్ణ, భరత్ యాదవ్, లింగం, రమేష్, మహేందర్, కిషన్, ప్రసాద్, మహేష్, నరేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగామాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 16)కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత కీర్తిశేషులు సూదిని జైపాల్ రెడ్డి 82వ జయంతి వేడుకలు పట్టణ కేంద్రంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆమనగల్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జైపాల్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంకేక్ కట్ చేసి పాలు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం. పీసీసీ సభ్యులు.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు జైపాల్ రెడ్డి. దేశానికి. రాష్ట్రానికి.చేసిన సేవలను ఆయన. ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో . డిసిసి నెంబర్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నర్సింమ్మ, బిచ్చు నాయక్, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, జిల్లా కార్యదర్శి కృాఎష్ణ నాయక్, శ్రీశైలం, తాలూకా కార్యదర్శి అలిమ్, సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగ్లీ రాములు, ఎంఏ ఖాదర్, యాదయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, సోషల్ మీడియా నాజర్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఫరీద్, కిషన్, ఖాదర్ ఖాద్రి, మైసయ్య, రాఘవేందర్, రఫీ, మల్లేష్, కాలే మల్లయ్య, రహీం, మహేష్, లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాపోటీలు యువతలో స్నేహభావం పెంపుకు దోహదం

## - యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దళపతిగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): క్రీడాపోటీలు యువతలో స్నేహభావం పెంపుకు దోహదపడతాయని యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించేలా కృషిచేయాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2015-16 ఎస్సెస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడాపోటీలు ఏర్పాటుచేశారు. ఈ పోటీలలో ప్రతిభచూపిన విజేతలకు మొదటిబహుమతిని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, ద్వితీయ బహుమతిని బిఆర్‌ఎస్ నాయకులు కడారి అల్లాజీయాదవ్, షీల్డ్‌లను మాజీ జడ్‌పిటిసి తనయుడు పగడాల దేవేందర్ సమకూర్చారు. ఈ మేరకు క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, పంచాయతి పాలకవర్గసభ్యులు, నాయకులు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి దళపతిగౌడ్ మాట్లాడుతూ ప్రతిభ ఉండి కూడ తగిన గుర్తింపుకు నోచుకోని గ్రామీణ క్రీడాకారులందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగినవిధంగా తోడ్పాటునందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాకారులు అందివచ్చిన అవకాశాన్ని సద్వినీయోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకునేలా మరింత పట్టుదలతో కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జట్ల కబడ్డీ క్రీడాకారులు, స్థానిక నాయకులు, పంచాయతి పాలకవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శకుడు త్రివిక్రమ్ క్షమాపణ చెప్పాలి

## సీఐటీయూ నాయకుల డిమాండ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 16) : ప్రపంచ మేధావి అయిన కార్ల్ మార్క్స్ మొత్తం ప్రపంచంలోనే దోపిడీ వ్యవస్థ పోవాలని కార్మిక వర్గ రాజ్యం రావాలని పోరాడిన గొప్ప నాయకుడని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. ఇటీవల దర్శకుడు త్రివిక్రమ్ చిత్రించిన చలన చిత్రంలో ప్రతినాయకుడి పేరును మార్క్స్ అని సంబోధించారని, ఆ పేరును వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తూ త్రివిక్రమ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. పెట్టుబడిదారి గ్రంధాన్ని రచించి పెట్టుబడి గ్రంథం ద్వారా పెట్టుబడుదారుల దోపిడీ మూలాన్ని శ్రామిక వర్గానికి నేర్పించిన చరిత్ర ఆయనదని గుర్తు చేశారు. గుంటూరు కారం అనే సినిమాలో విలన్ పాత్ర పేరును మార్క్స్ పేరును మార్చి, సినిమా దర్శకుడు, సినిమా హీరో మహేష్‌బాబులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు, కార్యదర్శి చంద్రమోహన్, కోశాధికారి కవిత, ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్, సాయిబాబా, సహాయ కార్యదర్శి స్వప్న, అల్లి దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు వీరయ్య, ఎల్లన్న, ఎల్లేష్, ప్రవీణ్‌కుమార్, టి.నర్సింహ్మ, ప్రేమాజీ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజల పక్షాన నిలవాలి

## 20వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ వంటేరు నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 16); పత్రికలు ప్రజల పక్షాన నిలవాలని 20వ డివిజన్ కాలనీ టిఆర్‌ఎస్ అధ్యక్షుడు వంటేరు నరసింహారెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ బి ఆర్ ఎస్ కాలనీ అధ్యక్షుడు మంగళవారం సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ శ్రీ శారద లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు ప్రజల వైపు నిలబడి ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారద లక్ష్మీనరసింహస్వామి ఆలయ సెక్రెటరీ బీరం రాజేశ్వర్ రెడ్డి, వంగ శ్రావణ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అనిల్ రెడ్డి, రాజా కృష్ణ, వేణుమాధవ్, కాలనీవాసులు అభిమానులు స్థానిక సూర్య దినపత్రిక పాత్రికేయులు బి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య పత్రికకు ప్రత్యేక గుర్తింపు



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 16); తెలంగాణ రాష్ట్రంలో సూర్య పత్రిక ప్రత్యేక గుర్తింపు పొందిందని నాదర్గుల్ ది భాగ్యనగర్ సొసైటీ సహకార బ్యాంకు డైరెక్టర్ చిగిరింత శ్రీరామ్ రెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ ది భాగ్యనగర్ సొసైటీ సహకార బ్యాంక్ డైరెక్టర్ సూర్య దిన పత్రిక క్యాలెండర్ 2024 ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.... పత్రికలు ప్రజల సమన్వయంతో పాటు కుల సంఘాల సమస్యలను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి కృషి చేయాలని అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సూర్య దినపత్రిక పాత్రికేయులు బి గణేష్, స్థానికులు, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, అశోక్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఇండియన్ పెట్రోల్ బంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొన్న బక్కని సాయికుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 16) : సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని బక్కని సాయికుమార్ స్థానిక యువకులతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఫాల్గుణ, పీ.శ్రీను, నరేష్, శ్రావణ్, చంటి, సురేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణములో ఎట్టకేలకు మూడు ఆధార్ సెంటర్స్ ఏర్పాటు



- కొన్నేళ్లుగా నాన అవస్థలు పడ్డా జనం
- నిరంతరం ఆధార్ కేంద్రాలు పనిచేస్తాయి
- ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 16)ః తాండూరు పట్టణములో ఎట్టకేలకు మంగళవారం నాడు మూడు ఆధార్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో కొత్తగా ఈ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాండూరులో ఇంతవరకు పోస్ట్ అఫీస్ లో ఒకే ఒక్క ఆధార్ సెంటర్ ఉండడంతో ప్రజలు నాన అవస్థలు పడ్డా విషయం తెలిసిందే ముఖ్యంగా వారం రోజుల క్రితం పోస్ట్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున జనం ఆందోళన కూడ చేశారు. ఈ సమస్యలను అన్నీ దృష్టిలో పెట్టుకొని మూడు ఆధార్ కేంద్రాల ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మూడు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ప్రతి రోజూ ఈ ఆధార్ కేంద్రాలు ఉదయం పది గంటల నుంచి పనిచేస్తాయి అని ఆయన అన్నారు. ఈ ఆధార్ కేంద్రాలలో బాయోమెట్రిక్ అప్డేట్ ఇ కె వై సి మరియు ఫోటో, మొబైల్ నెంబర్ అప్డేట్, పేరు, ఇంటి పేరు సవరణ తదితర సేవలను ఉపయోగించుకోవచ్చు అని ఆయన అన్నారు నూతన ఆధార్ కార్డు, చిరునామా సవరణ ప్రస్తుతం అందుబాటులో లేదు అని ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఇక నుండి ఆధార్ కేంద్రాల సేవలను ఉపయోగించుకోవచ్చు అని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలనిఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

# సంబురంగా సంక్రాంతి సంబరాలు

## స్వగ్రామానికి చేరుకున్న ప్రజలతో కలకలలాడుతున్న పల్లెలు





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 16)ః సంక్రాంతి పండగ నేపథ్యంలో పల్లెల్లో కోలాహల వాతావరణం నెలకొంది. చిన్న పెద్ద అందరూ వారి వారి కార్యక్రమాలలో పండగను ఆస్వాదిస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మహిళలు ఇంటి ముందు రంగవల్లికలు వేస్తూ సంతోషంగా గడిపారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూ పెరుగు బసంతం నిర్వహించి పిండి వంటకాలతో ఇంటిల్లిపాది హాయిగా సంక్రాంతి సంబరాలు ఆస్వాదించారు.

# మోదీ పాలనలో దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది

**-కేంద్ర ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జనవరి,16):దేశం ఆజాదీ కా అమృాఎత్ మహోత్సవ్ జరువుకుంటున్న ఈ సమయంలో, మనం వికసిత భారత్ సంకల్ప యాత్ర ను జరువుకుంటున్నామని, 2008, 09 సమయంలో భారత్ ఆర్థిక వ్యవస్థని 5 బలహీన ఆర్థిక వ్యవస్థ లో ఒకటిగా చూసేవారని, ప్రధాని మోదీ సమర్థ పరిపాలన ఫలితంగానే బలమైన 5 ఆర్థిక వ్యవస్థ లలో ఒకటిగా నేడు దేశం నిలిచిందని ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర మండలంలోని భోగారం గ్రామ పంచాయతీ లో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.

గ్రామ సర్పంచ్ సుంకరి కవిత జైహింద్ రెడ్డి ల తో కలిసి వెంకట్ రెడ్డి పథకాలను వీక్షించారు.సంకల్ప యాత్ర కు సంబందించి ప్రమాణం గ్రామస్తులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని మోదీ నేతృా ఎత్వంలోని కేంద్ర ప్రభుత్వ పదేళ్ల పాలనలో భారత్ ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించిందని, దేశ ఆర్థిక పరిస్థితి మారుతోంది, దాని ఫలం ప్రతీ పేదవాడికి చేరువవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు.

తెలంగాణ కు అందించిన నిధుల గురించి ఎంపిటిసి మాట్లాడుతూ..,గ్రాంట్ ఇన్ ఎయిడ్ లో రాష్ట్రానికి రూ.2.5 లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందని, రహదారుల అభివృాఎద్ధికి రూ.93000 కోట్లు, రైల్వే ల అభివృాఎద్ధికి గత 5 సంవత్సరాలలో రాష్ట్రానికి రూ.4500 కోట్లు ఇచ్చినట్లు ఆయన





తెలిపారు.వివిధ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి మరియు ప్రజలు నేరుగా వాటి నుండి లబ్ధి పొందేందుకు ఈ వాహనాలు మండలంలో తిరుగుతున్నాయి. ప్రజలు దీనిని మోడీ గ్యారెంటీ వాహనంగా పిలుస్తున్నారని ఎంపిటిసి,బీజేపీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకరి జైహింద్ రెడ్డి, బిజెపి కీసర మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాజీ వార్డ్ మెంబర్ అబ్ర బోయిన నాగరాజు ముది రాజ్, బిజెపి సీనియర్ నాయకులు మండల కార్యవర్గ సభ్యులు గోసుల శ్రీనివాస్, బిజెపి కార్యకర్త రాయబంటి నాగరాజు చారి, గ్రామ రైతులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రనాయక్ తాండాలో అయోధ్య రాముడి అక్షింతల వితరణ





దోమ, మేజర్ న్యూస్ (జనవరి 16)ః దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ అనుబంధ గ్రామం చంద్ర నాయక్ సోమవారం నాడు చంద్ర నాయక్ తాండాలో లో ఘనంగా అయోధ్య రాముడి అక్షంతలు పంపిణి చేశారు. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిరం గుడి ప్రారంభోత్సవ సందర్భంగా బుద్లాపూర్ చంద్ర నాయక్ తండాలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భజన భక్తులతో రామ రామ జయ జయ జయ రామ స్మరిస్తూ గ్రామంలో అక్షంతలు గడపగడపకు వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అయోధ్యలో 22వ తేదీన రాముల వారి విగ్రహాన్ని ప్రతిష్టాపిస్తున్నారని ఆరోజున ప్రతి ఒక్కరూ ఇంటి ముందు దీపాలు వెలిగించి అక్షంతలు తలపై పెద్ద వాళ్లతోటి ఆశీర్వాదం తీసుకోవాలి అదేవిధంగా శుభకార్యాలకు అక్షంతలు వాడుకోవాలి గ్రామ పెద్దలు అన్నారు. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ప్రతి ఇంటికి చేర్చాలని కృషితో , ప్రతి గడప గడపకు వెళ్లి అక్షింతలను అందించడం జరుగుతుందని కిషన్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, లక్ష్మణ్,ఆనంద్ గ్రామస్తులు చిన్నారులుపాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 16): మకర సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరువుకున్నారు. మూడు రోజులు జరువుకునే పండుగ సంబరాల్లో భోగి, సంక్రాంతి, కనుమ ను కొడంగల్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో పండుగను వైభవంగా జరువుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి ప్రత్యేకంగా అలంకరించారు. చిన్నారులు, యువకులు గాలి పటాలు ఎగరవేసేందుకు పోటీలు పడ్డారు.





## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రతిరోజు ఒక గంట క్రీడా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అని వెన్నచేడ్ గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి అన్నారు.వెన్నచేడ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన టీంకు,రెండో స్థానంలో నిలిచిన టీంకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి,గ్రామ పెద్దలు మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు, క్రీడలలో రాణించాలని,నిత్యం క్రీడలలో సాధన చేయడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఎదుగుదలకు తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి,మాజీ సర్పంచ్ అనంత లక్ష్మారెడ్డి,గ్రామ పెద్దలు రామ్ రెడ్డి,చెన్నయ్య,ఆశన్న గౌడ్,పులిందర్ రెడ్డి, దయానంద్,రమేష్ చారి, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ఉర్సు సందర్భంగా స్లో బైక్ రేస్‌లు



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని పంచదేవ్ పహాడ్ గ్రామంలో సంక్రాంతి ఉర్సు సందర్భంగా శ్రీ పాదఛాయా ఆశ్రమం వారు బహుమతి దాతగా అయోధ్య నగర్ యూత్ నిర్వహించిన స్లో బైక్ రేస్ పోటీలు నిర్వహించారు ఆ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు మొదటి బహుమతి గొల్ల నవీన్ కు 5000/ రూపాయలు, రెండవ బహుమతిగా కె.అంజనేయులు 3000/ రూపాయలు, మూడవ బహుమతిగా చందపూర్ రమేష్ కు 2000/ రూపాయలు గెలుపొందడం జరిగింది. ఈ స్లో బైక్ రేస్ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అయోధ్య నగర్ యూత్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచదేవ్ పహాడ్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## ఉత్సాహంగా ఉల్లాసంగా ముగిసిన ఆటల పోటీలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో యువత ఆటలు పోటీలలో పాల్గొని ప్రతిభ చాటుకున్నారు.గెలిచిన జట్లకు బహుమతుల ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా శనివారం నుంచి సోమవారం వరకు నవాబ్ పేట టౌన్ లో నవాబ్ పేట ప్రీమియర్ లీగ్ కు 1 మొదటి బహుమతి, 2 రెండవ బహుమతి,షీల్డ్స్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డీ ఇచ్చారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా వచ్చిన దుష్యంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఇక నుండి ఎలాంటి ఆటల పోటీల్లో అయినా గ్రామంలో జరిగే క్రీడలకు సహకరించాలని క్రీడాకారులు పేర్కొన్నారు.టోర్నమెంట్ ను విజయవంతముగా నిర్వహించిన గ్రామ పెద్దలకు, ఆర్గనైజర్స్ కు అన్ని టీమ్ ల క్రీడాకారులకు ప్రేక్షకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.విన్నర్ టీమ్ బిట్టు టీమ్ రన్నర్ అప్ టీమ్ ప్రకాష్ టీమ్ బెస్ట్ బ్యాట్స్మెన్ – కుచూరి రఘు కుమార్ లకు బహుమతులు అందజేశారు.

# సేవే లక్ష్యంగా రాఘవేందర్ నాయక్ ముందడుగు

- తండాలో ఎవరు చనిపోయినా ఆర్థిక సహాయం చేస్తూ..
- పలువురి మన్ననలు పొందుతున్న రాఘవేందర్ నాయక్





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తనకు నచ్చిన మార్గాన్ని ఎంచుకుని సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామ పంచాయతీకి చెందిన సభావట్ రాఘవేందర్ నాయక్. రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీకి చెందిన రాఘవేందర్ నాయక్ ఆ గ్రామపంచాయతీలో గల తండాల్లో ఎవరూ చనిపోయిన నేనున్నానంటూ వారికి తన వంతు సహాయం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. గత సంవత్సరం కాలంగా ఆయా తండాల్లో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ నేనున్నానని భరోసా కల్పిస్తూ ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తూ వారికి మనోధైర్యాన్ని ఇస్తున్నారు. బీటెక్ ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన రాఘవేందర్ నాయక్ ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో గ్రామపంచాయతీలోనే ఉంటూ రాజకీయంగా రాణిస్తూ పలువురికి సేవా కార్యక్రమాలు చేసే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. తాజాగా సింగమ్మగూడ గ్రామ పంచాయతీ హేమ్లా నాయక్ తండాలో 7వ వార్డు సభ్యురాలు సభావత్ లక్ష్మి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న సింగమ్మగూడ తండా యువనాయకులు సభావత్ రాఘవేందర్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి రూ. 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట గ్రామపెద్దలు సభావత్ వెంకట్ నాయక్, సభావత్ హిర్యా నాయక్, విస్లావత్ రాజ్యా నాయక్, సభవత్ రాములు నాయక్, పట్లావత్ భిక్య నాయక్,విస్లావత్ నార్య నాయక్,కేతావత్ రెడ్య నాయక్,విస్లావత్ శ్రీను నాయక్, సభవత్ రెడ్డి, కేతావత్ బాల్య నాయక్, సభవత్ రూప్సింగ్ నాయక్, దేవ్సింగ్ నాయక్, సభవత్ బాబు(జగ్గీ) గ్రామ యువకులు సభావత్ రెడ్య నాయక్, పట్లావత్ నరసింహ నాయక్, సభవత్ హతిరం నాయక్, సభవత్ సికిందర్ నాయక్, రమేష్, నరేష్, పీ,శివకుమార్ శ్రీకాంత్, దశరథ్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు కారం సినిమాలో విలన్ల పేర్లు మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి, లేకుంటే థియేటర్ల దగ్గర ఆందోళనలు చేస్తాం : ఎస్.ఎఫ్.ఐ.



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు కమ్యూనిస్టు మహాయోధులైనటువంటి మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతరకరమనీ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, గుంటూరు కారం సినిమా చిత్ర బృందం, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాసు తక్షణమే క్షమాపణ చెప్పాలి. సినిమాలో విలన్ల పాత్రలకు సంబంధించి సమ సమాజం కావాలని ఆకలి, పేదరికం పోవాలని కోరుకున్న మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టడం వారిని అవమానించడమే. సినిమాలో మహనీయులను అగౌరపరిచే విధంగా ఉన్న సన్నివేశాలను తక్షణమే తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ప్రస్తుతం ఉన్నటువంటి పెట్టుబడిదారీ విధానాల ఆలోచనలు కనుగుణంగా సినిమాలు తీయడం పలువురి డైరెక్టర్లకు ఆనవాయితీగా మారింది. వాస్తవాలను వక్రీకరించే విధంగా సినిమాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా నేడు వస్తున్న సినిమాలు చరిత్రను వక్రీకరణ చేసి తీసుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ కు నిజంగా సిద్ధ శుద్ధి ఉంటే ప్రపంచ మానవాళి,విప్లవాలకు దారులు చూపిన మార్క్స్ లెనిన్ల జీవితాల ఆధారంగా సమాజ గమనానికి ఉపయోగపడే విధంగా సినిమాలు తీయగలరా అని ప్రశ్నించారు.? మార్క్స్, లెనిన్ రచించిన సిద్ధాంతం ఆధారంగా అనేక దేశాల్లో విముక్తి పోరాటాలు జరిగాయని, పేదరికం నుండి విముక్తి పొందారని అలాంటి మహోన్నత వ్యక్తులు పేర్లను విలన్లుకు పెట్టడం సిగ్గుచేటు తివిక్రమ్ తక్షణమే వాటిని తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.లేకపోతే థియేటర్లు ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# మైసమ్మ తల్లికి ఘనంగా బోనాలు









**మద్దూరు మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామంలో వెలసిన మైసమ్మ జాతర రెండు రోజులపాటు ఘనంగా జరుగుతున్నాయి. మొదటిరోజు మైసమ్మ తల్లికి గ్రామంలో ఉన్న ప్రతి గడప నుండి బోనాలతో గ్రామంలో ఊరేగిస్తూ అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. అనంతరం భక్తులు అమ్మవారికి నైవేద్యం చెల్లించి, మొక్కలు చెల్లించుకున్నారు..భక్తులు కోరుకునే కోరికలు తీర్చే మైసమ్మ తల్లి దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం రెండు రోజులపాటు జరిగే కబడ్డీ పోటీలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.

## ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ఎర్రగట్టు తండాకు చెందిన లావుడియా జమ్ములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం నాడు అందజేశారు ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవత దృక్పథంతో 5000 రూపాయలను పంపించగా నాయకులు కుమారుడు లక్ష్మణ్ నాయక్ అంద చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉప అధ్యక్షుడు మంగ దొడ్డి నాగశేష్ యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పి రు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య నరేందర్ శాంతయ్య శివ మెకానిక్ శంకర్ రాములు కృష్ణయ్య రమేష్ రవి నాయక్ బుచ్చన్న నాయక్ హనుమంతు నాయక్ అర్చన నాయక్ నాయక్ తదితరులున్నారు.

## ముగిసిన సంక్రాంతి సంబరాలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించు కున్నారు. హిందువులకు ముఖ్యమైన పండుగలు సంక్రాంతి పండగ దీనినే పెద్ద పండుగ అని కూడా అంటారు. మొదటిరోజు భోగి పండుగ భోగి మంటలు వేయడం రెండవ రోజు సంక్రాంతి దైవ కార్యక్రమాలు నిర్వహించడం. మూడవది కనుమ పండుగ దీనిని పశు వుల పండుగ అని కూడా అంటారు. పశువుల పండగ రోజు సంక్రాంతి రైతులకు అండగా ఉండి తమ పొలాలలో వ్యవసాయానికి సహకారం అందించిన పశువులకు ఆరోజు శుభ్రంగా స్నానాలు చేయించి కుంకుమ బొట్లు అలంకరించి వాటికి ఇష్టమైన ఆహారాన్ని తినిపిస్తారు. ఈ మూడు రోజులు కలిపి పెద్ద పండుగ అని అంటారు. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు చేరుకొని బంధువులు రావడం పిల్లలు రావడం అందరూ కలిసి ఎంతో వినోదంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా అందరూ కలిసి పండుగను ఆనందంగా నిర్వహించుకుంటారు .అందులో భాగంగానే గ్రామాలలో వేడుకలు జరుపుకోవాలని ఆటలు ఆడుకోవడం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం మొదలైనవి బంధువులతో కలిసి ఎంతో ఉత్సాహంతో కొత్త కొత్త వారి మధ్య కొత్త కొత్తగా బట్టలు ధరించి కొత్త వారిని పరిచయాలు చేసుకుంటూ. ఎంతో ఆనందాన్ని పంచుకుంటారు .మూడు రోజులపాటు ప్రతి గ్రామంలో కూడా జనంతో నిండిపోయి .కులాహలంగా కార్యక్రమాలను జరుపుకుంటారు .ఈ పండుగకు చేసిన ప్రత్యేకమైన తిను బండారాలను ఒక్కరూ పంచుకుంటూ నోర్లు తీపి చేసుకుంటారు.వారి యొక్క జీవిత విషయాలని తెలుసుకుంటారు .అందులో భాగంగానే గ్రామాలలో ఉండే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకుంటారు. అలాగే యువత ఎక్కువగా ఆట పోటీల్లో నిమగ్న మై ఆసక్తికరమైన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఈ మూడు రోజుల పండుగను ఎంతో సంతోషంగా గడుపుతుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు యువకులు ప్రజలు యువకులు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు.

## కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన ఉదయ్ కుమార్, రాజులకు సన్మానం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన యువకులు ఉదయ్ కుమార్ యాదవ్, రాజు ముదిరాజ్ లు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్ వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మున్ముందు ఉన్నత పదవులను పొందాలని ఆశీర్వదించారు.నేటి యువ త వారిని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.

# ముగిసిన మూడు రోజుల సంక్రాంతి సంబరాలు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. హిందువులకు ముఖ్యమైన పండుగలు సంక్రాంతి పండగ దీనినే పెద్ద పండుగ అని కూడా అంటారు. మొదటిరోజు భోగి పండుగ భోగి మంటలు వేయడం, రెండవ రోజు సంక్రాంతి దైవ కార్యక్రమాలు నిర్వహించడం. మూడవది కనుమ పండుగ ను. పశువుల పండగ ను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. సంక్రాంతి రైతులకు అండగా ఉండి తమ పొలాలలో వ్యవసాయానికి సహకారం అందించిన పశువులకు ఆరోజు శుభ్రంగా స్నానాలు చేయించి కుంకుమ బొట్లు అలంకరించి వాటికి ఇష్టమైన ఆహారాన్ని తినిపిస్తారు. ఈ మూడు రోజులు కలిపి పెద్ద పండుగగా జరుపుకుంటారు. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు చేరుకొని బంధువులు రావడం పిల్లలు రావడం అందరూ కలిసి ఎంతో వినోదంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా అందరూ కలిసి పండుగను సంతోషంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే గ్రామాలలో వేడుకలు జరుపుకోవాలని ఆటలు ఆడుకోవడం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం మొదలైనవి బంధువులతో కలిసి ఎంతో ఉత్సాహంతో కొత్త కొత్త వారి మధ్య కొత్త కొత్తగా బట్టలు ధరించి కొత్త వారిని పరిచయాలు చేసుకుంటూ. ఎంతో ఆనందాన్ని పంచుకుంటారు .మూడు రోజులపాటు ప్రతి గ్రామంలో కూడా జనంతో నిండిపోయి .కులాహలంగా కార్యక్రమాలను జరుపుకుంటారు .ఈ పండుగకు చేసిన ప్రత్యేకమైన తిను బండారాలను ఒక్కరూ పంచుకుంటూ నోర్లు తీపి చేసుకుంటారు.వారి యొక్క జీవిత విషయాలని తెలుసుకుంటారు .అందులో భాగంగానే గ్రామాలలో ఉండే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకుంటారు. అలాగే యువత ఎక్కువగా ఆట పోటీల్లో నిమగ్నమై ఆసక్తికరమైన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఈ మూడు రోజుల పండుగను ఎంతో సంతోషంగా గడుపుతుంటారు. ముఖ్యంగా మహిళలు రంగురంగులతో ముగ్గులను వేస్తూ ఎంతో సంతోష వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు యువకులు ప్రజలు యువకులు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు.

## నూతన హాస్పిటల్‌ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు






**ఉండవెల్లి మేజర్ న్యూస్:** మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి శ్రీ సరోజినీ నూతన హాస్పిటల్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రంగారెడ్డి, గజేంద్ర రెడ్డి, జడ్పిటిసి హనుమంత్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ లు శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రకాష్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, కిషోర్, గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,భరత్ రెడ్డి, ఆనంద్, రఘు రెడ్డి, లోకేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# పర్థిపూర్‌లో ఘనంగా క్రీడా పోటీలు

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని పర్థిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారెడ్డి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు క్రీడలలో










గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్థిపూర్ గ్రామ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ శకుంతల కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు బురనప్ప, చిన్నచింతకుంట మండల కాంగ్రెస్ నాయకులు తెలుగు వెంకటేష్, వికలాంగుల వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, పర్థిపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బ్రహ్మానందం రెడ్డి, శేఖర్ రెడ్డి, నీరటి నరసింహారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, హొన్నిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాధవులు, ఉప్పరి కృష్ణయ్య, డోలుమల్లప్ప, ఖాజామైనుద్దీన్, జీపు రాజు, కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఊరంతా పండుగ వాతావరణం

▶▶ బోనమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు ▶▶ బోనాలతో ఊరేగింపుగా వచ్చి నైవేద్యాలు సమర్పించిన మహిళలు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 16): తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర పండగ ఉత్సవాలు ఇంటింటా పండుగే. బోనమ్మ గ్రామ మహిళలు బోనాలతో బోనాన్ని ఎత్తుకుంటున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలతో గ్రామ ప్రజలు బోనాల్లో మునిగి తేలుతున్నారు. మంగళవారం చింతామణి పట్నం గ్రామంలో బోనమ్మ తల్లికి



బోనాల నైవేద్యాలతో ఊరేగింపుగా వచ్చి గ్రామస్తులు అమ్మవారి ముగ్గులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విమలమ్మ, ఉప సర్పంచ్ విక్రమ్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శివరాజ్, రామ్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, హరిచంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు గౌడ్, మొగులప్ప, మానెప్ప, పిచ్చుకుంట్లనర్సప్ప, కురువ మల్లప్ప, లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్, ఎంపీటీసీ కాకి రాములు,జైపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మీర్ ఖాన్ పేట్ లో క్రికెట్ లీగ్ 4వ సీజన్ ముగింపు కార్యక్రమంలో మంగళవారం విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నేటితరం విద్యార్థులు,యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. మొదటి స్థానంలో టైటాన్,రెండవ స్థానంలో బుల్స్ నిలిచాయి. కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గదిండ్ల సత్తయ్య,గండు నరసింహ, కాకి పెద్ద నరసింహ, కాకి చిన్న నరసింహ, బొమ్మరాజు యాదయ్య, కాకి సంతోష్ కుమార్, మద్ది శ్యాంసుందర్, కాసోజు శివప్రసాద్ చారి, ఆర్గనైజర్ చిర కృష్ణ,పాల జనార్ధన్, కాకి గణేష్, అందే కార్ నిరంజన్,కొర్ని శ్రీకాంత్ ,కొర్మి నరసింహ, కొండూరు అంజి, పంతం మధుసూదన్ యాదవ్, పెద్దమని శివకుమార్, ఆలూరు శివ పంతం బాలకృష్ణ, పంతం మల్లేష్ యాదవ్, పల్స బాలకృష్ణ గౌడ్, ఆలూరు ప్రశాంత్, పాశం శ్రీకాంత్ యాదవ్, కాకి రవీందర్ ముదిరాజ్, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్,అందేకర్ జగదీష్ బాబు,చిర్ర అరవింద్,పంతం బాలకృష్ణ యాదవ్, పల్స బాలకృష్ణ గౌడ్, సాటు నరేష్ యాదవ్, కాకి గణేష్ ముదిరాజ్, వంగూరు శివ యాదవ్,పాల జంగయ్య యాదవ్, వంగూరు శ్రీశైలం యాదవ్,కాకి నవీన్ ముదిరాజ్, కాకి శివకుమార్ ముదిరాజ్, కొరిమి రాము, పల్సర్ సురేష్ గౌడ్, లింగం, ఆలూరి సిద్దు, బన్నీ శ్రీశైలం,కాకి అక్షయ్ కుమార్పాల్గొన్నారు.

# మండలంలో ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి వేడుకలు

- సంక్రాంతి పండుగ నేపథ్యంలో మూడురోజులపాటు గ్రామాల్లో సందడి వాతావరణం

-గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రీడాపోటీలు - బహుమతుల అందజేత

మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 16): పాడి, పంటలు ఇండ్లకు చేరి ప్రజలంతా ఆనందమయంగా జరుపుకునే సంక్రాంతి పర్వదిన వేడుకలను మాడ్గుల మండలంలో ప్రజలు గత మూడురోజులుగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలిరోజు భోగి, మరునాడు మకర సంక్రాంతి అనంతరం కనుమ పండుగలను పురస్కరించుకొని జీవనోపాధి, ఉద్యోగరీత్యా దూర ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న మండలవాసులు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలు, తండాలలో సందడి వాతావరణం నెలకొంది. సంక్రాంతి పండుగనేపథ్యంలో మహిళలు, చిన్నారులు ఉదయాన్నే రంగు రంగుల రంగవళ్ళులతో తమ ఇండ్లముందు వాకిళ్ళను అలంకరించారు. అదే విధంగా గుమగుమలాడే పిండివంటలతో బంధువులు, కుటుంబీకులంతా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పల్లెల జీవనవిధానాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిభింబించేలా గంగిరెద్దులు, హరిదాసులు తదితరాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని కొల్కులపల్లిలో గ్రామసర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఎంపిటిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్రెడ్డిలు తమ మనుమరాలు, మనుమడితో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



## మైల్వర్ గ్రామంలో సంక్రాంతి కానుక కబడ్డీ టోర్నమెంట్

**విజేతలకు బహుమతులు అందజేత**



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 16): బషీరాబాద్ మండలం పరిధిలోని మైల్వార్ గ్రామం లో కబడ్డీ పోటీలు నిర్వహించారు కబడ్డీ పోటీలలో దాదాపు 12 జట్లు పాల్గొన్నారు రెండు రోజులుగా హోరాహోరీగా సాగిన ఈ టోర్నీలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆడికి మొదటి బహుమతి సొంతం చేసుకుంది. రెండో బహుమతి స్థానికులు గెలుచుకున్నారు గెలుపొందిన ఇరుజట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ జేఏసీ అధ్యక్షులు రాము గౌడ్ , మహాత్మ జ్యోతిబాపూలే ఉపాధ్యక్షులు కురువ బాలు యాదవ్, బషీరాబాద్ మండల్ యూత్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, స్థానిక నాయకులు హమ్మిరెడ్డి, ఎండి ఖలీల్ ఇర్ఫాన్, ఆర్గనైజర్ విజయ్, అభిషేక్ ,నగేష్, రఫిక్, ఫాయస్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

**మానవతా దృక్పథాన్ని చాటుకున్న మన్నెగూడ ఎంపీటీసీ మస్రత్ ఆదిల్**



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 16): బీద బిక్కి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మన్నెగూడ ఎంపీటీసీ మస్రత్ ఆదిల్ అన్నారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని కొంపల్లి వృద్ధాశ్రమంలో నిస్సహాయుకులకు, నిరుపేదలకు వృద్ధులకు చలికాలం సందర్భంగా ఆదిల్ గ్రూప్స్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేసి తన ఉదారతనాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ప్రపంచానికి మనల్ని పరిచయం చేసిన తల్లిదండ్రులు నిజమైన దేవుళ్ళు అని అన్నారు. అహర్నిశలు వారికి అండగా ఉంటూ ఆసరాగా ఉండాలని సూచించారు తల్లిదండ్రులను యాది మరిస్తే ఆ పరిస్థితిని ఒక్కసారి ఎలా ఉండునో ఊహించుకోవాలని మనోవేదనకు గురయ్యారు. మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 70 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు తనవంతు సాయంగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మానవతా దృక్పథంతో వారికి దుప్పట్లను పంపిణీ చెయ్యడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్ షకీల్, యువ నాయకులు సిద్ధిఖ్, మైనార్టీ నాయకులు మీరాసాబ్ జహీర్ పాషా, మొహమ్మద్ సలీం, సయ్యద్ అలీ, షేక్ అమీర్ హుస్సేన్, ఆదిల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.